సిరిసిల్లలో పంపిణీకి సిద్ధంగా ఉంచిన కుట్టుమిషన్లు (ఫైల్)

కుట్టుమిషన్ల పంపిణీ ఎప్పుడో?

- ఎలక్షన్ కోడ్ పేరిట నిలిపివేత
- ఎన్నికలు పూర్తయినా పంపిణీ కాని వైనం

ఎల్లారెడ్డిపేట, మే 24: పేద ముస్లిం మహిళల ఆర్థిక సాధికారత కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సిరిసిల్ల నియోజకవర్గానికి సుమారు ₹40లక్షల వ్యయంతో 405 కుట్టు మిషన్లను మంజూరు చేసింది. కుట్టు మిషన్లపై కేసీఆర్ స్టిక్కర్లు ఉండడం, ప్రభుత్వం మారడంతో కుట్టు మిషన్ల పంపిణీ ప్రక్రియన కొత్త సర్కారు నిలిపివేసింది. గతేడాది అక్టోబర్ 10న సిరిసిల్ల కలెక్టరేట్‌లో నాటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ చేతుల మీదుగా నియోజకవర్గానికి పది మంది చొప్పున లబ్ధిదారులకు పంపిణీ చేసి మిగతావి, తర్వాత అధికారుల చేతులమీదుగా పంపిణీ చేద్దామని భావించారు. ఈ క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ నిలిచిపోయింది. ఎన్నికలు ముగిసి ప్రభుత్వం మారడంతో పేద మైనార్టీలు తమకు మంజూరైన కుట్టు మిషన్లు ఎప్పుడు పంపిణీ చేస్తారని ఆశతో ఎదురు చూస్తున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఆరు నెలలు గడుస్తున్నా కుట్టు మిషన్ల పంపిణీపై దృష్టిసారించకపోవడం వెనక కారణాలను ఆరా తీయగా, మిషన్లపై కేసీఆర్ స్టిక్కర్ తొలగించి, నిబంధనలను మార్చి మిషన్లకు పంపిణీ చేసే ఆలోచనలో సర్కారు యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. నిబంధనలను మారిస్తే గతంలో లిస్టులో లబ్ధిదారులుగా తమ పేర్లు ఉంటాయా.. కుట్టుమిషన్ వస్తుందో రాదో అంటూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన కుట్టుమిషన్లు పంపిణీ చేయడం లేదు. ఈ విషయమై జిల్లా మైనార్టీ కార్పొరేషన్ అధికారి సర్వర్‌ను వివరణ కోరగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు మిషన్లు పంపిణీ చేస్తామని తెలిపారు.

స్వామివారి దర్శనం కోసం క్యూలో నిలబడ్డ భక్తులు

రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ టౌన్, మే 24: వేసవి సెలవులను పురస్కరించుకుని వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం శుక్రవారం రద్దీగా కనిపించింది. సుమారు పది వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి, కల్యాణకట్టలో తలనీలాలను సమర్పించుకున్నారు. కోడెమొక్కు చెల్లించుకుని, క్యూలైన్ల మీదుగా ఆలయంలోనికి ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నను దాదాపు రూ.9లక్షలకు పైగా ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు వెల్లడించారు.

ఇసుక డంప్ స్వాధీనం

ముస్తాబాద్, మే 24: రామలక్ష్మణులపల్లెలో నిల్వ చేసిన ఇసుక డంప్‌లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ సురేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుమతుల్లేకుండా ఇసుకను తరలించినా, నిల్వచేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- అప్పుడే అధికారులకు అనుభవం వస్తుంది
- కలెక్టర్ అనురాగ్ జయంతి
- పథకాల అమలుపై ఏఎస్‌వోలకు శిక్షణ

జిల్లా పర్యటనకు వచ్చిన ఏఎస్‌వో శిక్షణ అధికారులతో కలెక్టర్ అనురాగ్‌జయంతి

కలెక్టరేట్, మే 24: ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో మంచి పని అనుభవం వస్తుందని కలెక్టర్ అనురాగ్‌జయంతి పేర్కొన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్‌కు చెందిన ఏఎస్‌వోలు (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్) శిక్షణలో భాగంగా జిల్లాకు 27మంది ఈ నెల 20న వచ్చారు. శుక్రవారంతో వారి జిల్లా పర్యటన ముగింపు సందర్భంగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశమయ్యారు. కేంద్ర రక్షణ, పట్టణ గృహ నిర్మాణ, హైవే రహదారుల, కార్మిక, ఉపాధి కల్పన శాఖలకు ఎంపికైన ఏఎస్‌వోలు ఐదు రోజుల్లో గ్రామాల్లో పరిశీలించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు తీరును పరిశీలించడంతో సంపూర్ణ అవగాహన వస్తుందని వివరించారు. విధి నిర్వహణలో ఈ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. సంప్రదాయాల్లో ఇక్కడి పండుగలు, పూజలు, జీవన శైలి శిక్షణకు వచ్చిన వారందరికీ ఒక మధురానుభూతిగా నిలిచిపోతుందని వివరించారు. శిక్షణకు వచ్చిన వారు పలు గ్రామాల్లో ఉపాధిహామీ పనులు, వైకుంఠధామాలు, ప్రైమరీ హెల్త్‌సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఎగువమానేరు ప్రాజెక్టు, పంటల సాగును పరిశీలించారని జడ్పీ సీఈవో ఉమారాణి తెలిపారు. ఇక్కడ రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ భిక్షపతి ఉన్నారు.

మీ సేవ అర్జీలు పరిష్కరించాలి

మీ సేవ అర్జీలు గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి తహసీల్దార్లను ఆదేశించారు. ధరణి, మీ సేవ, పెండింగ్ కోర్టు కేసులు, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణిలో వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్లు పరిశీలించి తమ పరిధిలోని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దార్ల పరిధిలో లేనివాటిని ఆర్డీవోలు, కలెక్టర్‌కు ఫార్వర్డ్ చేయాలని సూచించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు తమ పరిధిలోని కోర్టు కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ మాట్లాడుతూ, ఆయా మండలాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్లు పరిశీలించాలని సూచించారు. లారీల కొరత, ఇతర ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైస్‌మిల్లుల్లో ధాన్యం అన్‌లోడింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

'భేటీ బచావో-భేటీ పడావో'పై అవగాహన

జగిత్యాల రూరల్, మే 24: హన్మాజిపేట్‌లో శుక్రవారం జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో మహిళలకు భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత బృందం సభ్యులు, అధికారులు మాట్లాడుతూ, భేటీ బచావో-భేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజనా, బాల్యవివాహాలతో కలిగే అనర్థాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

కల్యాణకట్ట, గోశాల తనిఖీ

వేములవాడ టౌన్, మే 24: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి కల్యాణకట్ట, గోశాలను శుక్రవారం ఆలయ ఈవో రామకృష్ణ తనిఖీ చేశారు. కల్యాణకట్ట, గోశాలలోని సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించద్దని సూచించారు. గోశాలలోని గోవులను పరిశీలించి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రతాప నవీన్, కుమార్, గోశాల పర్యవేక్షకుడు గుండి నర్సింహమూర్తి, సీసీ ఎడ్ల శివ సాయి, తదితరులు ఉన్నారు.

అధికారులకు సూచనలు ఇస్తున్న ఆలయ ఈవో రామకృష్ణ

జిల్లా నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న మండల మున్నూరుకాపు సంఘం సభ్యులు

మున్నూరుకాపుల అభివృద్ధికి కృషి

రుద్రంగి, మే 24: జిల్లాలో మున్నూరుకాపుల అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మున్నూరుకాపు మండలాధ్యక్షుడు తూం జలపతి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శి పొంచెట్టి శంకర్‌ను సంఘం సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ, మున్నూరుకాపులు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఇక్కడ మండల సభ్యులు పిప్పరి మోహన్, బింగిశెట్టి వెంకటేశ్, ఎర్రం రాజలింగం, ఎర్రం నర్సయ్య, ఎంగల మల్లేశం, పల్లికొండ నర్సయ్య, నంది కిషన్, బాల్‌రెడ్డి, తిరుపతి, నరేందర్, లక్ష్మణ్, శ్రీనివాస్, భిక్షపతి, తదితరులు ఉన్నారు.

ఒకరి బలవన్మరణం

సిరిసిల్ల రూరల్, మే 24: ఇందిరానగర్‌కు చెందిన చల్ల నర్సయ్య(53)కు ముగ్గురు ఆడపిల్లలు. వారి విహహం చేసేందుకు ₹8 లక్షల వరకు అప్పు చేశాడు. చేసిన అప్పు తీర్చేమార్గంలేక మనస్తాపానికి గుర య్యాడు. ఈ క్రమంలో శుక్రవారం తన ఇంటి ముందు ఉన్న రేకులషెడ్డులో ఉరేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నర్సయ్య భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అగ్రహారంలోని పాలిసెట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు యాదయ్య

పాలిసెట్ ప్రశాంతం

రాజన్న సిరిసిల్ల, మే 24 (నమస్తే తెలంగాణ)/వేములవాడ రూరల్: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల (2024-25 విద్యా సంవత్సరంలో) కోసం శుక్రవారం నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో ఏడు పరీక్ష కేంద్రాల్లో 1,651మంది విద్యార్థులకు గానూ 1,517మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను రాష్ట్ర పరిశీలకుడు యాదయ్య, జిల్లా కోఆర్డినేటర్ బీ రాజగోపాల్ పరిశీలించారు. పరీక్ష కేంద్రాలను తనిఖీ అధికారులు భూపేశ్, భగవాన్‌సింగ్, వెంకటేశ్వరావు పర్యవేక్షించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

కోనరావుపేట, మే 24: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. గడువు కాలం చెల్లినవి, నకలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేయకుండా ఉండాలన్నారు. అన్నం పెట్టే రైతన్నను మోసగిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు విత్తనాలను పొందిన ప్రతి రైతుకు రసీదు అందించాలని సూచించారు. ఇక్కడ ఎస్ఐ ఆంజనేయులు, ఏవో వెంకట్రావమ్మ, ఏఈవోలు ఉన్నారు.

వేములవాడ దవాఖానలో కార్పొరేట్ స్థాయి సేవలు

- వార్డుల్లో కలియదిరిగిన కమిషనర్ అజయ్‌కుమార్

వేములవాడ ఏరియా దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

వేములవాడ, మే 24: వేములవాడ ప్రభుత్వ ఏరియా దవాఖానలో ఈ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వేములవాడ ఏరియా దవాఖానను పరిశీలించి, మాట్లాడారు. వేములవాడ ఏరియా దవాఖానకు ప్రతిరోజూ ఓపీ కోసం 500మందికి పైగా రోగులు వస్తున్నారని తెలిపారు. వేములవాడ ప్రభుత్వ దవాఖానకు కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు ఆయన వార్డుల్లో కలియతిరిగి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలు రికార్డును పరిశీలించారు. ఆయన వెంట వేములవాడ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రేగులపాటి మహేశ్ రావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ మురళీధర్‌రావు, వైద్యులు శ్రీనివాస్, బాబు, తిరుపతి, సంతోష్‌చారి, కార్యాలయ పర్యవేక్షకుడు నాగరాజు, తదితరులు ఉన్నారు.

ప్రశ్నించేగొంతుకను గెలిపిద్దాం

రాకేశ్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

ముస్తాబాద్, మే 24: విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుక అయిన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్ పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. శుక్రవారం వారు జనగాం పట్టణంలోని 11, 12వ వార్డుల్లో 300 మంది ఓటర్లను కలిశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో ముస్తాబాద్ మండల నాయకులు శ్రీనివాస్, చిగురు నరేశ్, జవ్వాజి బాలకృష్ణగౌడ్, జెగ్గు నరేశ్, ఏనుగందుల నరసింహులు, బనక నాగరాజు, సోషల్ మీడియా వారియర్ బద్దిపడిగె నందు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వేములవాడ రూరల్, మే 24: మారుపాక గ్రామానికి చెందిన అవధూత గంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితమైయ్యాడు. ఈ సందర్భంగా మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ట్రస్ట్ తరపున సదరు కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.

సిరిసిల్ల రూరల్, మే 24: ఇందిరానగర్ జీపీ పరిధిలోని భరత్‌నగర్‌కు చెందిన రుద్రారపు చంద్రయ్య పిడుగుపాటుతో మరణించగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ నాగరాజు, బండి జగన్, ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి ఉన్నారు.

గంగయ్యకు నగదు అందజేస్తున్న మన చారిటబుల్ ట్రస్ట్‌సభ్యులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

సంపాదించుకోవచ్చు

★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-311319

CHANGE OF NAME

★మోతె చందు, తండ్రి సమ్మయ్య, గ్రామము కొత్తపల్లి అను నేను నా పేరును మోతె చంద్రశేఖర్‌గా తేది. 24-05-2024 రోజున మార్చుకొనుచున్నాను. ఇక మీదట మోతె చంద్రశేఖర్ గా కొనసాగించబడును.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మోహినికుంటలో వేసవి శిక్షణ

మోహినికుంట గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థులు

ముస్తాబాద్, మే 24: మోహినికుంటలో గ్రంథాలయం నిధులతో నిర్మించిన గ్రంథాలయ భవనంలో పాఠకులకు వేసవి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను ఆర్‌బీఎస్ మండల మాజీ కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు సమకూర్చడంతో గ్రంథాలయం యువకులతో నిండుగా కనిపిస్తున్నది. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందించడంతో నిత్యం పాఠకులు వస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

ప్రమాదవశాత్తు శ్రీగంధం తోట దగ్ధం

సారంగాపూర్, మే 24: మండలంలోని నేచపల్లి గ్రామానికి చెందిన ఎడమల తిరుపతి రెడ్డి మూడెకరాల్లో శ్రీగంధం తోట సాగు చేస్తుండగా శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. సుమారు 900 చెట్లతో పాటు ₹లక్ష విలువైన పైపులు కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. సుమారు ₹15లక్షల నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అలాగే, తోట పక్కనే ఉన్న కందుకూరి తిరుపతికి చెందిన డ్రిప్ పైపులు, పాకాల నడిపి నర్సయ్యకు చెందిన ఎకరం పది గుంటలు, పాకాల చిన్నమల్లయ్యకు చెందిన ఎకరం పది గుంటల్లో నాటిన శ్రీగంధం చెట్లు కాలిపోయాయి.

హనుమాన్ పెద్ద జయంతికి ఏర్పాట్లు

మల్యాల, మే 24: కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో ఈ నెల 29 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు నిర్వహించే హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఆలయ హోమగుండంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, సునీల్, చంద్రశేఖర్, ఏఈఈ లక్ష్మణరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కొడిమ్యాల, మే24: నాచుపల్లికి చెందిన చిన్న కొమురయ్య (42) గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న కొమురయ్య గురువారం ద్విచక్ర వాహనంపై పూడూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్నాడు. పూడూర్ శివారులోకి రాగానే మల్యాలకు చెందిన గడుగు శివతేజ ద్విచక్ర వాహనంతో వెనుక నుంచి ఢీకొట్టాడు. కొమురయ్యకు తీవ్ర గాయాలు కాగా కరీంనగర్‌లోని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు మృతి చెందాడు. కొమురయ్య భార్య అంజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ముస్తాబాద్, మే24: ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆర్‌బీఎస్ మండల మాజీ అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు పేర్కొన్నారు. మోహినికుంటలో బొల్లవేని మల్లేశ్-భాగ్య దంపతుల చిన్న కుమారుడు ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 10జీపీఏ సాధించడంపై గోపాల్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హేమంత్‌తోపాటు అతడి తల్లిదండ్రులను శుక్రవారం గ్రామంలో సన్మానించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్‌రావు, నాయకులు గోవవర్ధన్‌రావు, బిల్లం మురళి, మినుప దేవయ్య, ఎడ్ల దేవకిషన్, రాజాం భుమరాజు మోతే శ్రీనివాస్, శీలం నర్సింలు, శీలం జితేందర్, గొట్టె సుమన్, సంఘం వెంకటేశ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మోహినికుంటలో హేమంత్‌ను అభినందిస్తున్న కల్వకుంట్ల గోపాల్‌రావు

రథంపై నుంచి స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

కనులపండువగా రథోత్సవం

గంభీరావుపేట, మే 24: కొత్తపల్లిలో శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవాన్ని శుక్రవారం కనులపండువగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయ త్పూర్వం హోమం, బలిహరణం నిర్వహించి ఐదు అంతస్తుల రథంపై స్వామివారిని పుర వీధుల గుండా ఊరేగింపు చేశారు. చిన్నారుల నృత్యాలు, కోలాటాల మధ్య స్వామి వారి రథానికి మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని కట్నకానుకలు సమర్పించారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

క్రీడా దుస్తుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, మే 24: బొప్పాపూర్‌లో వాలీబాల్ క్రీడాకారులకు గొల్లపల్లికి చెందిన కొండ ఆంజనేయులుగౌడ్ క్రీడాదుస్తులు అందించారు. యువత క్రీడల్లో రాణించాలని, ప్రోత్సాహంగా 60మందికి దుస్తులు అందించినట్లు పీఈటీ ప్రభాకర్ తెలిపారు.

క్రీడాకారులకు పండ్లు పంపిణీ

ఇల్లంతకుంట, మే 24: వేసవి క్రీడా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య శుక్రవారం పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ పీఈటీలు నర్ర శ్రీనివాస్‌రెడ్డి, సాన బాబు, మామిడి శ్రీనివాస్, నిర్వాహకులు దాసరి శివరాం, ఒగ్గు మధు, కీసరి బాబు, యాస నిఖిల్, పైస మోజెస్, నవీన్, రుషి, విక్కి ఉన్నారు.

కీడాకారులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ నర్సయ్య

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

సిరిసిల్ల టౌన్, మే 24: హైదరాబాద్‌లో ఈ నెల 22, 23తేదీల్లో జరిగిన ఫెడరేషన్ కప్ ఏజ్-50 గ్రూప్ స్విమ్మింగ్ పోటీల్లో సిరిసిల్లకు చెందిన చొప్పదండి శ్రీనివాస్ పాల్గొని సత్తాచాటారు. 200మీటర్లు బ్యాక్ స్ట్రోక్ విభాగంలో ప్రథమ బహుమతి, 100మీటర్లు బ్యాక్ స్ట్రోక్ విభాగంలో ద్వితీయ బహుమతి, 50మీటర్లు బ్యాక్ స్ట్రోక్ విభాగంలో ద్వితీయ బహుమతులు సాధించాడు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన శ్రీనివాస్‌ను బీజేపీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ రవీందర్ అభినందించారు.

పంచాయతీ వనరుల పరిశీలన

హరిదాస్‌నగర్‌లో నర్సరీ సంరక్షణ వివరాలు తీసుకుంటున్న డీపీవో

ఎల్లారెడ్డిపేట, మే 24: హరిదాస్‌నగర్ గ్రామ పంచాయతీలోని పలు వనరులను డీపీవో వీరబుచ్చయ్య శుక్రవారం పరిశీలించారు. నర్సరీలో మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కంపోస్టు షెడ్డు, పల్లె ప్రకృతి వనాలను పర్యవేక్షించారు. ఇక్కడ ఎంపీవో వజీర్ అహ్మద్, కార్యదర్శి సంపత్, సిబ్బంది ఉన్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి

జగిత్యాల కలెక్టరేట్, మే 24: జిల్లాలో నకిలీ విత్తనాల చలామణిని పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసు అధికారులు కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేయాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన జిల్లాలో నకిలీ విత్తనాల క్రయవిక్రయాల అడ్డుకట్ట, నెలవారి నేరాలపై వ్యవసాయాధికారులు, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. బీజీ 3 పత్తి విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తే రసీదు తీసుకోవాలన్నారు. నేరాలు, చోరీల నియంత్రణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు.